ప్రజాశక్తి

Vol. 2, no. 51

(Feb. 24, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 51

(Feb. 24, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పెజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 24—2—47 సోమవారం [సంచిక 51

భారతనావికుల సమ్మెదినోత్సవం

పుదుచ్చేరిలో కాల్పులు

పుదుచ్చేరి, ఫిబ్రవరి 22

నిన్నటిరోజున పుదుచ్చేరిలో భారతనావికుల సమ్మెదినో ...ం సందర్భంలో సంపూర్ణంగా హర్తాళ్ జరిగింది. ...లు, స్కూళ్ళు మూయబడినాయి. ట్రేడ్ యూనియన్ల ఫెడరేషన్ వారు వూరేగింపు జరిపారు. ఒకచోట ...లు ఊరేగింపుపై కాల్చారు. ఫలితంగా రాజగోపాల్ ...ర్మికుడు చనిపోయాడు.

మైసూరు కాంగ్రెసు సత్యాగ్రహానికి

కొచ్చిన్ ప్రజామండలి సహాయం

తిరుచ్చూర్, ఫిబ్రవరి 22

కొచిన్ సంస్థాన ప్రజా మండలి కార్యవర్గము, పార్లమెంటరీపార్టీవారు నేడు సమావేశమై మైసూరు సంస్థాన కాంగ్రెసు ప్రారంభించబోయే సత్యాగ్రహోద్యమానికి పూర్తి సహాయం యిచ్చేటందుకై తీర్మానించారు. ప్రజల కోరిక ... మన్నించి, వెంటనే బాధ్యతాయుత పరిపాలన నివ్వవలసిందంటూ మైసూరు సంస్థానాధీశుని కోరుతూ తీర్మానించారు.

మలబారుపోలీసుల దురంతాలు మితిమీరాయి

కందక్కుడ్ లో స్త్రీలను చెరిచారు

అరెస్టుచేసిన వారిని తీవ్రంగా హింసించారు

(మా విలేఖరి)

కాలికట్, ఫిబ్రవరి 22

మలబారులో పోలీసుల దురంతాలు చాలా పెచ్చు పెరుగుతున్నాయి. ఈ నెల 13 వ తేదీన కందక్కుడ్ లో ముగ్గురు రైతు స్త్రీలను వారు మానభంగం చేశారు.

13 వ తేదీన కొందరు మలబారు స్పెషల్ పోలీసులు, ఖద్దరుబట్టలు, ధరించిన కొందరు రౌడీలు వారి చూపుతూండగా కంద క్కుడ్ లో ఒక ఇంటిని చుట్టు ముట్టారు. ఆ రౌడీలు పోలీసుల గూఢచారులుగా పని చేసిన తొత్తులు. ఆ యింట్లోవున్న వారందరినీ (అంతా స్త్రీలే వున్నారు) ఒక హాలులో పెట్టి తాళంవేసి, ముగ్గురినిమాత్రం యీడ్చుకొనివచ్చారు. వారు కేకలు పెట్టకుండా నోళ్ళలో గుడ్డలు కూరారు. పోలీసులు, రౌడీలు కలిసి ఆ స్త్రీలను చెరిచారు. కేరళ ...ష్ట్ర కాంగ్రెసు కమిటీ వేసేవిచారణ కమిటీ ...ందు యీ స్త్రీలు సాక్ష్యం యివ్వడానికి ...ద్ధంగా వున్నారు.

చిట్టచివరకు మాతృభూమి (కాంగ్రెసు దిన పత్రిక) కూడా వారి దురంతాలను ప్రకటించక తప్పిందికాదు. 16 వ తేదీన పయ్యూనూర్ నుండి వారి స్వకీయ విలేఖరి పంపిన ఈక్రింది వార్తను 19 వ తేదీ మాతృభూమి ప్రకటించింది.

"కాంతీ, కోరంలలో మలబారు పోలీసు దళాలు నిన్న ఉదయం మనియార కేలప్పన్ మొదలగువారిని అరెస్టు చేశారు వారిని స్థానిక జమీందారు యింటికి తీసుకువెళ్ళి, మగ్గాఇవ్వనందుకు తీవ్రంగా హింసించినట్లు కాంగ్రెసు కమిటీ ఆఫీసుకు వార్త వచ్చింది. మనియార కేలప్పన్ ను విపరీతంగాహింసించడం వలన లేచి, నడిచే స్థితిలోకూడా లేడని తెలుస్తోంది. మలబారు పోలీసులకు జమీందారు యింట్లో పెద్ద విందు జరిగింది."

6 నెలలకు పైగా మలబారు పోలీసులు చిరక్కల్ తాలూకాలో తీవ్రహింసాకాండ నడుపుతూవున్నా, మాతృభూమి ఇంతవరకు వానిని సమర్థించడమో, వక్రీపుచ్చి వ్రాయడమో, లేక పూర్తిగా మరుగుపరచడమో చేస్తోంది. పోలీసు దురంతాలను గురించి అది వ్రాయడానికి ఇదే మొదలు. దీనిని పట్టే చిరక్కల్ తాలూకా ఘోరపరిస్థితులు తెలుసుకోవచ్చు.

హాజాంగ్ గ్రామాలను నిర్మూలించి వేస్తున్నారు

కలకత్తా, ఫిబ్రవరి 21

రాజ్యాంగసభలో కమ్యూనిష్టు సభ్యుడు కామ్రేడ్ సోమనాథ లాహిరీ హాజాంగ్ ప్రజలపై మిలిటరీ చేస్తున్న దౌర్జన్యాలను వెంటనే నిలిపేందుకై కలుగ చేసుకోవలసిందని మహాత్మా గాంధీ, మహమ్మదాలీజిన్నా, జవహర్ లాల్ నెహ్రూ పటేల్ గార్లకు ఈక్రిందితంతి యిచ్చారు.

"మైమెన్సింగ్ జిల్లాలోని సుసాంగ్ రైతాంగాన్ని ఈస్టరన్ రైఫిల్సు సైనికదళాలు నిర్మూలిస్తున్నారు. నిరాయుధ రైతాంగం మీద కాలుస్తున్నారు. ఎందరో స్త్రీ పురుషులు చచ్చిపోయారు. దుర్గాపూర్, నలితాబారీ, కల్మకండా, షేర్పూరు ఠాణాలలో గ్రామాలకి గ్రామాలు తుడిచిపెట్టేస్తున్నారు. హలువాఘాట్ పోలీసుస్టేషనువేపు సైన్యాలతో డి. ఐ. జి. వెడుతున్నాడు. ఆహారపదార్థాలు దోచుకొని, ఇళ్ళు తగులబెడుతున్నారు. జ్యోతిబసు ఎమ్. ఎల్. ఏ. స్నేహాంశు ఆచార్య, బార్—ఎట్—లా గార్లతోకూడిన అనధికార విచారణ సంఘాన్ని ఆ ప్రదేశంలోకి రాకూడదని నిషేధించారు. పత్రికా విలేఖరిని రాత్రి వరకూ మిలిటరీ క్యాంపులో నిర్బంధించి వదలిపెట్టారు. ప్రజారక్షణ వలంటీర్లను అరెస్టుచేశారు. మరతుపాకులు, టామీగన్ లు విమానాలు తీసుకు వచ్చారు. మీరు వెంటనే కలుగచేసుకోవాలి."

బాధ్యతా నిర్వహణకు అందరూ సహకరించాలి

బ్రిటిష్ ప్రకటనలో ధైర్యం ప్రతిభా కనిపిస్తున్నవి

పండిత నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22

పండిత నెహ్రూ, బ్రిటిష్ ప్రకటనపై యిలా ప్రకటిస్తున్నారు:

"బ్రిటిష్ ప్రధాని అట్లీ చేసిన ప్రకటనను, నేటి పరివర్తన దశను సంతృప్తికరంగా సమాప్తి చేయాలనుకునేవారందరూ శ్రద్ధతో పరిశీలిస్తున్నారు. ఈ ప్రకటనలో కొన్ని భాగాలు అస్పష్టంగా వున్నవి. 1948 జూన్ లోగా అధికారాన్ని భారతీయులకు అప్పగిస్తామని యిందులో ప్రకటించారు. అంతేగాక అందుకు అవసరమైన పనులన్నీ ముందే చేయాలనికూడ తెలిపారు.

"ఇలా అయినప్పుడే త్వరగా అధికారాన్ని మార్చుకోవడం జరుగగలదు. కాబట్టి యీ అంశం చాలా ముఖ్యమైనది. ఈ ప్రకటనను నేనూ నా సహచరులూ సమగ్రంగా పరిశీలిస్తున్నాం. మార్చి 8 వ వర్కింగు కమిటీ సమావేశమవుతుంది. ఆ కమిటీ ఈ నూతన పరిస్థితిపై నిశ్చితాభిప్రాయాన్ని ప్రకటిస్తుంది.

"అయినప్పటికి బ్రిటిషు ప్రభుత్వ నిర్ణయం ధైర్యాన్ని, ప్రతిభను చాటుతున్నది. అధికారాన్ని 1948 జూన్ లోగా అప్పగిస్తామనడం వల్ల కొంత పరిస్థితి చకచకా నడువనీయున్నది. ఇందువల్ల మనందరిపై పెద్ద బాధ్యత పడుతున్నది. ఇది మనందరకొక సవాలు. దీనిని ధైర్యంగా ఎదుర్కోవాలి.

"మన ప్రయత్నాలన్నిటిని చెడగొట్టి అభ్యుదయాన్ని అరికట్టుతూ వచ్చిన అంతరంగిక కలహాలను మానుకొని, భారతదేశ స్వతంత్రాన్ని మటుకే మనసులో ఉంచుకొని ఈ బాధ్యతను మనం వహించాలి.

"రాజ్యాంగసభ కార్యక్రమాన్ని ఇంక త్వరగా ముగించాలి. అర్హమైన రాజ్యాంగ చట్టాన్ని తయారుచేసి ప్రజా సౌకర్యాలను కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఇంతవరకు ప్రత్యేకంగా ఉంటూ వచ్చిన వారందరు ఈ సంయుక్త చారిత్రక కర్తవ్యంలో చేరవలెనని, అనుమానాలను భయాలను వదలివేయుమని మరొకసారి కోరుతున్నాను.

"ఏ విధంగా నిర్మితమైనప్పటికి రాజ్యాంగ సభ స్వేచ్ఛాపూర్వకంగానే నడవగలదు. ఇందులో బలవంతం పనికిరాదు. పరిస్థితులు మాత్రమే బలవంతపరచగలవు. బ్రిటిష్ పాలన అంతంకాగానే భారతదేశ పాలన బాధ్యత ప్రజలమీదా, వారి ప్రతినిధులమీదా పడుతుంది. ఆ బాధ్యతను వారు నిర్వహించాలి. మనం కలసికొని మన సమస్యలను ఎందుకు పరిష్కారం చేసుకోరాదు? బయటవారెవ్వరూ ఇకమీద మనకు సాయపడరు. అటంకమూ చేయరు."

"బ్రిటిష్ ప్రజల పక్షంగా మనప్రజల యెడల ప్రభుత్వం సద్భావం వెల్లడించింది. బ్రిటన్ కూ ఇండియాకూ చాలరోజులనుండి తగాదాలు, ద్వేషభావం ఉండినది. కాని ఈగతం గడచిపోయిందని, ఇకమీద బ్రిటిష్ ప్రజలతో స్నేహసంబంధాలు ఏర్పరగలవని ఆశిస్తున్నాను."

మరొక ప్రకటనలో నెహ్రూ వేవెలుకూ తనకూ తగాదాలున్నట్లు, మౌంటుబాటన్ తనకు మిత్రుడైనట్లు ప్రకటితమైన వార్తలను ఖండించారు.

నెహ్రూ ప్రకటనపై లీగు వర్గాల వైఖరి

పండిత నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం లోని తనసహచరులతో సంప్రదించి ...పైప్రకటన చేశాడని తెలుస్తున్నది. ... ముస్లింలీగు కార్యవర్గం సాధికారికంగా ... భావ మివ్వనన్నది.

అనధికారవర్గాలవల్ల తెలిసిన ... నెహ్రూ ప్రకటనలోని ఉద్దేశంబాగున్నా అస్పష్టంగా వుందని లీగు వాదులు ...

ఒక లీగు నాయకుడిలా అన్నాడు. "ఇలాంటి విజ్ఞప్తులను కాంగ్రెసు నాయకులు ఇంతకుముందు కూడ చేశారు. కాని, ఆచరణలో సంయుక్తభారతమన్నది వారువదులుకో లేదు. ఆ లక్ష్యంనుండి నెహ్రూ మారితే లీగు కూడ సహకరిస్తుంది. అఖండ భారత లక్ష్యం ఎటూ అసాధ్యమని అట్లీ ప్రకటన స్పష్టంచేసింది.

"నేడున్న రాజ్యాంగసభ పనిచేయటం అంటే అది లీగు సహకారాన్ని చేకూర్చ లేదు. ఇప్పుడు కొత్త పద్ధతిలో మనం ఆలోచించాలి. రెండు స్వతంత్ర రాజ్యాలన్న ప్రాతిపదికగా ఉంచుకొని, స్వేచ్ఛాపూర్వకమైన ఒడంబడిక ద్వారా అందరికి సమానమైన వ్యవహారాలను పరిష్కరించుకోవాలి. ఈ సూత్రాన్ని కాంగ్రెసు అంగీకరిస్తే ... డున్న ద్వేషభావం మాయమవుతుంది."

అట్లీ ప్రకటన అర్థంలేని చెత్త

ముస్లింలీగు కార్యవర్గ సభ్యుని ప్రకటన

లండన్, ఫిబ్రవరి ...

అఖిలభారత ముస్లింలీగ కార్యవర్గ సభ్యుడైన ఎ. ఆర్. సిద్దికి ఇక్కడ ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ సభలో మాట్లాడుతూ అట్లీ ప్రకటనపై ఇలా ఉపన్యసించాడు:

"అట్లీ ప్రకటన చాలవరకు అర్థంలేని వట్టి చెత్త. ఎందుకంటే 1948 జూనులో బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని వదిలి పోతుందన్న మాట వంచనాదృష్టితో చెప్పారు. నిజంగా వారు భారతదేశం వదిలివెళ్ళేటట్టయితే బ్రిటిష్ ఇండియాకు మాత్రమే అధికారం అప్పగిస్తామనడమెందుకు?

"బ్రిటిష్ ప్రభుత్వం స్వదేశ సంస్థానపతులను బ్రిటిష్ రాజా చేతి కీలుబొమ్మలుగా తయారుచేసిఉంచింది. ఈసంస్థానాధిపతులను మనోవర్తిఇచ్చి పంపివెయ్యాలి. వారి అధికారాలను ఆయా సంస్థానాల ప్రజలకు అప్పగించి వెయ్యాలి. అట్లీ చెప్పనివిషయాలెన్నింటినో మనం పరిశీలించి అర్థం చేసుకోవాలి.

ఇండొనీషియాలో బ్రిటిష్ కుట్ర

"బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవలి చేసి...

(మిగతా 4 వ పేజీలో)

కలకత్తా, ఫిబ్రవరి 22

రాజ్యాంగసభలోని కమ్యూనిస్టు సభ్యుడు కామ్రేడ్ సోమనాథ లాహిరీ బ్రిటిషు ప్రకటనపై ఇలా వ్యాఖ్యానించారు:—

"భారతదేశానికి అధికారాన్ని అప్పగించడానికంటూ ఒక తేదీని బ్రిటిషు ప్రభుత్వం నిర్ణయించడం సర్చిమోసం. ఆ తేదీలోగా కాంగ్రెస్-లీగులు ఒక సమాధానానికి రాలేవన్న ఊహపై బ్రిటన్ ఆధారపడింది. ఆరోజునాటికి, సమాధానం ఏర్పడలేదంటూ రాజ్యాంగ నిర్మాణసభద్వారా భారతదేశం యావత్తుకు రాజ్యాంగచట్టాన్ని నిర్మించుకునే భారతీయుల హక్కునుగూర్చి తాము లాక్కోవాలని బ్రిటిషు ప్రభుత్వం చూస్తున్నది.

"తనకు ముందున్న సామ్రాజ్యవాద ప్రధానులలాగే, అట్లీ తన ప్రకటనలో బ్రిటిష్ ప్రభుత్వం తన యిచ్చవచ్చిన రాజ్యాంగ ...వనాన్ని భారతదేశంపై రుద్దగలదని తెలియజేశాడు. అలా బ్రిటిషు ప్రభుత్వం మనపై రుద్దే రాజ్యాంగచట్టం కేవలం తమ పెత్తనాన్ని కొనసాగించుకొనే దృష్టితో వేయబడుతుంది.

రాజ్యాంగసభకు నీళ్ళువదిలారు

"రాజ్యాంగసభకు ఆచరణలో పూర్తిగా అట్లీ ప్రకటన నీళ్ళు వదులుతున్నది. ఈసభ ద్వారా ఏదో ఒకరకమైన స్వతంత్రాన్ని సాధించగలమని మననాయకు లింతవరకు భ్రమపడేవారు.

"కాంగ్రెస్ సంయుక్త భారతవాంఛను, అనేక పరిమితులతో నైనప్పటికి బ్రిటిష్ ప్రణాళికలో ఒక కేంద్రప్రభుత్వాన్ని ఏర్పరచడంలో బ్రిటిష్ రాయబారులు పూర్వం అంగీకరించారు. దానినకూడ ఈనాడు అట్లీ ప్రకటన త్రోసిపుచ్చింది.

"అధికారాన్ని వేరున్నరాష్ట్రప్రభుత్వాలకు గాని లేక సహేతుకమైన మరొక పద్ధతిలో గాని అప్పగిస్తామంటూ అట్లీ ప్రకటించాడు. "శాంతిభద్రతలను రక్షించే సమర్థతగల" ప్రభుత్వాలకు అధికారాన్ని అప్పగించడం తన ఉద్దేశమని ప్రకటించాడు. ఇందువల్ల

రాజ్యాంగ సభకు స్వస్తి

సంయుక్తభారతానికి తిలాంజలి

అట్లీ ప్రకటనపై కామ్రేడ్ లాహిరీ ప్రకటన

మతావేశ విచ్ఛిన్నకర శక్తులకు మరింత ప్రోద్బలం కలుగుతుంది. రాష్ట్రాలలో తగాదాలు అంతఃకలహాలు ఇప్పుడున్నప్రభుత్వాలపై చెలరేగుతాయి. మరొక విధంగా శాంతిభద్రతారక్షణలో తమ సామర్థ్యాన్ని చూపించాలని కొన్ని ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజాపోరాటాలను, జీవనవృత్తికోసం జరిగే ఉద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నిస్తాయి. ఇలా రెచ్చగొట్టడమే బ్రిటన్ ఉద్దేశం.

నిరంకుశ ప్రభువులకు స్వేచ్ఛ

"పైన సంస్థానాధిపతులకు సార్వభౌమాధికారాలను అప్పగిస్తామంటూ బ్రిటిష్ ఇండియాలో ఏర్పడబోయే ప్రభుత్వానికి సంస్థానాలపై ఏమీ అధికారముండదని అట్లీ ప్రకటించాడు. ఇందువల్ల నిరంకుశ సంస్థానాధిపతులు సంస్థానప్రజలకు స్వేచ్ఛా స్వతంత్రాలివ్వకుండా నిరంకుశ పాలన సాగించ వీలవుతుంది. అంతేకాక ఇండియా యూనియన్ లో చేరడానికి ఈ సంస్థానాధిపతులు అభివృద్ధి నిరోధకమైన షరతులు పెట్టడం సాగుతుంది.

ఈ కుట్రను కాంగ్రెస్ లీగు నాయకులు గ్రహించాలి

"భారత స్వతంత్రాన్ని విచ్ఛిన్నంచేయ తలపెట్టిన ఈ కుట్రను మరుగుపుచ్చి అట్లీ ప్రకటన కాంగ్రెస్-లీగ్ నాయకులలో కొంత ఆశాభావాన్ని రేకెత్తించింది. ఇప్పుడున్న రాష్ట్రప్రభుత్వాలకు అధికారాన్ని అప్పగిస్తామంటూ అస్సాం, సరిహద్దురాష్ట్రాల విషయములో కాంగ్రెస్ నాయకులకు సంతృప్తి కల్గించేందుకు అట్లీ ప్రయత్నించాడు. మరొకవేపు అన్నిపార్టీల ఆమోదం పొందినప్పుడే ఏ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగాన్నిగాని అంగీకరిస్తామని చెబుతూ అట్లీ లీగును దువ్వాడు.

"వేవెల్ ను తొలగించడం, 1935 ఇండియా చట్టాన్ని అప్పుడంగా ఏదో మారుస్తామని చెప్పడం మూలంగా, కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వంలోనుండి రాజీనామా ఇవ్వకుండా చేయడమే అట్లీ ఉద్దేశం. లీగు సభ్యులను తాత్కాలిక ప్రభుత్వంలోనుండి తొలగించక, తాత్కాలిక ప్రభుత్వంలో విభేదాలు తగాదాలు శాశ్వతంగా ఉండేట్లు బ్రిటన్ చూచుకున్నది.

ఈ ప్రకటనను అంగీకరించితే అంతఃకలహాలకు దారితీస్తుంది

"ఏపార్టీగాని ఈకుట్రను గ్రహించకుండా బ్రిటిష్ ప్రకటనను ఆమోదిస్తే, చాల రాష్ట్రాలలో అంతఃకలహాలు బయలుదేరుతాయి; అప్పుడు బ్రిటన్ తమ ఇష్టంవచ్చిన నీచపు షరతులను భారతదేశంపై విధించ వీలవుతుంది. హిందువులకుగాని, ముస్లిములకుగాని స్వతంత్రంరాదు. కేవలం సామ్రాజ్య వ్యతిరేక పోరాటం నడిపే మన సంయుక్త శక్తి దుర్బలమయిపోతుంది.

"ఈ కుట్రను గ్రహించి, సంపూర్ణభారత స్వతంత్రకోసం సామ్రాజ్యవాద వ్యతిరేక అంతిమ పోరాటానికిఐక్యంకావడం నేడుప్రతి దేశభక్తుని కర్తవ్యం, దీని అనిభావించాలి."

ప్రజాశక్తి

1947 ఫిబ్రవరి 24 : సోమవారం

మద్రాసు రాష్ట్రంలో నిర్బంధ విధానం

"మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టు లెవ్వరికీ [illegible] కార్యక్రమం సాగించేటందుకై [illegible] స్వాతంత్ర్యం మిగల్చదలచలేదని [illegible] పై రాష్ట్రంవారెవ్వరికీ తెలియదు. [illegible] లో ఒక్క చిరక్కల్ తాలూకాలోనే [illegible] విస్టులు, సానుభూతిపరులు, రైతులు [illegible] 450 మందికి పైగా అరెస్టు చేయ[illegible]. వారిపై దొంగ కేసులు నడుపు[illegible]న్నారు. పోలీసులు అంతటో ఆగలేదు [illegible] కామ్రేడ్స్ కొంత్రై ఇళ్ళల్లో [illegible] చేస్తున్నారు. 1942లో పోలీసులు [illegible], బలియా, మిడ్నపూర్ లలో [illegible] సమరిక్కడా సాగిస్తున్నారు. [illegible] బియ్యం, వంటపాత్రలు, పక్కలు, [illegible]. అనుకు చివరుగా పడలకూడా [illegible] పోయారు. కమ్యూనిస్టుపార్టీ కేరళ [illegible] కామ్రేడ్ కృష్ణపిళ్లెయింట్లో [illegible] పెట్టుకుపోయారు. కృష్ణ [illegible] రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతులుగల [illegible]. ఆయన భార్యను, ఆమె తల్లిని, [illegible] తిండిలేకుండా చేశారు. మా పార్టీ [illegible] నాయకులలో ఒకరి కుటుంబానికే [illegible] దుస్థితి కల్పించారంటే పల్లెటూళ్లలో [illegible] విషయంలో ఎంతెంత హెూరాలు సాగించబడుతున్నాయో ఊహించుకోవచ్చు. [illegible] పైకప్పులు లాగివేస్తున్నారు. కొన్ని [illegible] కూల్చేస్తున్నారు. కూరలపాదులు ధ్వంసం చేస్తున్నారు. జైళ్ళలో వున్నవారి కుటుంబాలను మాడ్చి హింసించాలని వారి ప్రయత్నము. ఈ విషయాలను దేశాభిమాని వివరాలతోసహా ప్రకటిస్తూంది. కాని, ప్రధాని ప్రకాశంగారు తమ పార్టీవారి దాడి నుండి ఆత్మరక్షణ చేసుకోవడంలో ఈ విషయాలు ఆలోచించడానికి కూడా తీరుబడి లేకుండా వున్నారు. పోలీసులకు స్వేచ్ఛ నిచ్చివేసి, వారు చేస్తున్న దేమిటో తెలుసు కొనవలసినా లేదు.

ఈ ఎత్తులు కమ్యూనిస్టులను అణచలేవు. [illegible] ప్రజలు అసహ్యించుకుంటారు. "కాంగ్రెసు మంత్రులకాలంలో ఇవన్నీ జరుగుతూన్నప్పుడు ఇంక దీని ఎక్కువ ఏమిటి?" అని ప్రశ్నిస్తారు. కాంగ్రెసు యొక్క ప్రతిష్ఠ భారత జాతీయోద్యమానికి ఒక పెద్ద ఆసరా. ప్రకాశంపంతులుగారు పోలీసులకు బ్లాంక్ చెక్కు ఇచ్చివేశారు. అందుచేతనే మద్రాసు రాష్ట్రానికి వెలపల వున్న పత్రికలు. దేశభక్తులు అటువంటి దురంతాలను దోషిగులను ఖండించాలి.

మమ్మల్ని అణచివేయటం సాధ్యంకాదు కాంగ్రెసుయొక్క పవిత్రమైన పేరుకు కళంకంమాత్రం పోలీసులు తెచ్చిపెడుతున్నారు.

పత్రికలపై దాడి

మద్రాసురాష్ట్రంలో ఈ దాడికి గురి అవుతూన్నది మా 'కామ్రేడ్స్' ఒక్కటేకాదు. [illegible] పాటు పత్రికలుకూడ నిర్బంధాలకు గురి అవుతున్నాయి. ఫిబ్రవరి 16 వ తమిళ నాడుపార్టీ వారపత్రిక 'జనశక్తి' నుండి [illegible] 2 వేల ధరావతు తీసుకుంది. [illegible] పాఠకులు 2060 రూపాయలు. [illegible] పత్రికను నిలబెట్టుకున్నారు [illegible] 6 వ తేదీన 'దేశాభిమాని' (కేరళ పార్టీ [illegible] పత్రిక) నుండి 8 వేల రూపాయలు [illegible] కోరారు. 'దేశాభిమాని' పాఠకులు [illegible] 8470 రూపాయలు పంపి [illegible] రక్షించుకొన్నారు. దీని అర్థం [illegible] మేము ఎవరికోసం పోరాడు[illegible] వారు మమ్మల్ని అనుకో[illegible] అనే అర్థం. మా పోరాటాన్ని మేము [illegible] సాగిస్తాం.

[illegible] కాంగ్రెసు మంత్రులుండగానే [illegible] పత్రికా స్వాతంత్ర్యం [illegible] కారంటే మన స్వాతంత్ర్యోద్య[illegible] భవిష్యత్తుకే పెద్దదెబ్బ. ప్రకాశం మంత్రివర్గంనుండి ప్రజలు ప్రజాస్వామిక [illegible] అపేక్షించడం తగదు.

[illegible] ద్వారా శిక్షించే పద్ధతిని దాద[illegible] పత్రికా ప్రపంచం ప్రధమంనుండి వ్యతిరేకిస్తూంది. ఇప్పుడుకూడా సమస్య పత్రికా స్వాతంత్ర్య సమస్యే. దానిమీదదాడి జరుపుతూన్నది కూడా వెనుకటి ప్రభుత్వాధికారులే. కాని వారు ప్రకాశంగారి ప్రధానిత్వాన్ని మాటుచేసుకొని తమ దుర్ణయాలు సాగిస్తున్నారు. ఆ విధంగా జరగనీయకుండా చేయడానికై ప్రకాశంగారిమీద భారత పత్రికలు వొత్తిడితెచ్చి స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరచాలి.

— పి. సి. జోషి

మద్రాసు, ఫిబ్రవరి 20

మద్రాసు మంత్రివర్గ సంక్షోభం రాష్ట్ర ప్రజలందరినీ కలవరపెడుతోంది. కాంతంగా దాటి బయటపడే సూచనలుగూడా ఏమీ కనపడటంలేదు.

కాంగ్రెసు శాసనసభ్యులలోగల కక్షలన్నీ నానాటికి బలిసి, కుళ్ళు అంతా ఒక్కసారిగా బయటికి తోసుకువస్తోంది. వివిధ కక్షలకు మధ్యగల భేదాలన్నీ వీధికెక్కినాయి.

అయితే మన మంత్రివర్గం భవిష్యత్తు ఏమి కానున్నది? ఎక్కడ చూసినా ఇదే ప్రశ్న. సింధురాష్ట్రం గతే మనకుగూడా పడుతుందా? 93వ సెక్షన్ ప్రయోగించి, స్థిరమైన మంత్రివర్గానికి పరిస్థితులు లేవనే మిషతో ఇంగ్లీషుగవర్నరు శాసనసభను రద్దుచేసి, తననియంత పరిపాలన ప్రారంభిస్తాడా? అట్టి దురవస్థ మనకుగూడా పడుతుందా? అనే ప్రశ్నలుగూడా బయలుదేరుతున్నాయి.

ఎవరికి సంతోషం?

మద్రాసు గవర్నరుగూడా అలాంటి పని చేస్తాడా? అతడు ఒక అతితమైన సహృదయుడుగా మన కాంగ్రెసు నాయకులే మనకు మరీ మరీ జ్ఞాపకంచేస్తూ వచ్చారుగా?

మంత్రివర్గ సంక్షోభం నిజానికి అతన్ని ఏమాత్రం కలవరపెట్టడంలేదు. మంత్రివర్గ విషయాల్లో అనవసరంగా జోక్యం కల్గించుకోడని గూడా ప్రతీతి.

నిజానికి ఎందుకు కల్గించుకోవాలి? మంత్రివర్గానికి, ఇంగ్లీషుగవర్నరుతో తగాదా ఏమీ లేదు. ఇక ప్రభుత్వఅధికార్లు. ఉద్యోగస్తులు మిలిటరీ, పోలీసుదళాలు యధాప్రకారంగా తమ ప్రజాపీడనా సాంప్రదాయంలోనే కార్యక్రమం సాగిస్తున్నప్పుడు గవర్నర్ కల్పించుకోవలసిన పని సాధారణంగా వుండకపోవచ్చు.

కాని నేడో: "అసాధారణ పరిస్థితి ఏర్పడినప్పుడు అతడుమాత్రం ఏంచేస్తాడు? ఒక్క కలంగీటుతో తనపని తాను సాగిస్తాడనటంలో ఏం సందేహంలేదు.

త్రిందటివారంలో మధురలో మాట్లాడుతూ (మధుర ప్రజానాయకుల నందరిని జైళ్ళలో పెట్టించిన తరువాత అక్కడికి ప్రయాణం కట్టాడని గుర్తించండి!) పౌరులంతా పోలీసులకు మిలటరీకి ప్రభుత్వ అధికార్లకు సాయం చేస్తూ అశాంతిని అణచడానికి తోడ్పడాలని ప్రభుభక్తి ప్రబోధం చేశాడు.

అతడు చాలా తెలివైనవాడు. సూటిగా ఇలాంటి ప్రబోధంచేస్తే ఎలా ఉంటుందో! అందుకని దాంతోపాటు ప్రజలంటే పరితపిస్తున్నట్టు మొసలి కన్నీళ్ళుగూడా కార్చాడు. దిండిగల్‌లో మాట్లాడుతూ "ఇంత ప్రయాణం చేశానుగాని మంచిపంట పండిందనిగాని, పంటకు మంచి ధర ఉందనిగాని, దరిద్రం లేదనిగాని చెప్పే రైతు ఒకడుగూడా ఇంత వరకు నాకు కన్పించలేదు" అంటూ ప్రజా సానుభూతివేషంవేశాడు.

పదవులకోసం తగవులాటేగాని ప్రజాక్షేమంకొరకు ప్రయత్నంలేదు

మద్రాసు గవర్నరు 93 సెక్షను ప్రయోగిస్తాడా

(మా రాజకీయ విలేఖరి)

నిజానికి ఈ ఇంగ్లీషు ప్రతినిధికి ఇక్కడ పండితే ఏం బట్టింది? లేకపోతే ఏం పట్టింది? చీలికలు పెట్టి, అంతర్యుద్ధాలను ప్రోత్సహిస్తూ తమ పెత్తనాన్ని నిలబెట్టుకోవాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్న ఇంగ్లీషు ప్రభుత్వానికి మనలో చీలికలు ఇంకా ఎక్కువైతే ఇంకా మరీ సంతోషం. అసలు వాళ్ళ జీవితమే నేడు మన చీలికలమీద ఆధారపడి ఉందని మనకు తెలుసు.

ఎందుకీ సంక్షోభం?

మంత్రివర్గంలో చీలికలుచూసి సంతోషపడేది కేవలం పరాయిప్రభుత్వం. దానికి తొత్తులుగా ఉండి బ్రతికే జమీందార్లులాంటి కొద్దిమంది మాత్రమే. ప్రజా సామాన్యానికి తమిళనాడులోగాని ఆంధ్రలోగాని ఎవరికీ హాయిగాలేదు.

కాని ఈ సంక్షోభానికి కారణాలు ఏమిటి?

శాసనసభ్యులలోగల కక్షలు ఈనాడు బ్రద్దలయి బయటపడ్డా, ఇవేమీ కొత్తవికావని 10 నెలలనుంచి మంత్రివర్గం ఏర్పడినప్పటి నుంచీ ఉన్నవని అందరికీ తెలిసిన విషయమే. 10 నెల్లనుంచి కేవాలన్ని బలిసిపోయినవంటే, మొదటిలోగల భేదాలను క్రమేణా తగ్గించేసి ప్రజాసేవకై కృషిచేయగల ఐక్య పక్షంగా కాంగ్రెసు పక్షాన్ని తయారుచేయగల ప్రజా కార్యక్రమాన్ని మంత్రివర్గం అనుసరించలేదనే సత్యం వెంటనే బోధపడుతుంది.

తిండికి, బట్టకు కరువై, జీవితావసర వస్తువులన్నీ దొంగమార్కెట్టులోకి ప్రవహిస్తున్న దారుణ పరిస్థితిని ఎదుర్కోవలసిన ప్రజాసామాన్యంలో ప్రకాశం మంత్రివర్గమంటే నమ్మకంగూడ క్రమేణా నశిస్తోంది. ప్రజా శత్రువులుగా తయారైన దొంగవ్యాపారులను, జమీందార్లను, తదితర స్వలాభాపేక్షపరులను శిక్షించడంలో వెనుకంజవేస్తూ, ప్రజాసేవకులపై ఆర్డినెన్సులు చలాయించడంతో, మంత్రివర్గంపట్ల అసంతృప్తిజ్వాలలు రాష్ట్రంలో అన్నిమూలలా రేగుతున్నాయి.

ఆహార ఉత్పత్తిని అధికం చేయటానికి అవసరమైన భూమి విధానంలో తీవ్రమైన మార్పులేమీ మంత్రివర్గం ప్రవేశపెట్టలేదు. బట్టమూలు ఉత్పత్తిని అధికంచేసే మిల్లుల పాలనీని వ్యతిరేకించి మంత్రివర్గం అసమర్థత వెల్లడించుకుంది. గుడ్డ కరువు ప్రబలింది.

విద్య, ఆరోగ్యం, మొదలైన ప్రజోపయోగ కార్యకలాపాల విషయంలో మార్పులు శూన్యం!

పోతే పోలీసులకు, ప్రభుత్వ అధికార్లకు పగ్గాలన్నీ వదిలేసి సంచరించే స్వేచ్ఛ ఏర్పడింది.

ప్రతికక్షులుకూడ ప్రజాసమస్యలు తీసుకోలేదు

అయితే ప్రకాశం మంత్రివర్గాన్ని ఎదిరించే ప్రతికక్షులు యీ ముఖ్యసమస్యల విషయంలో మంత్రివర్గ పాలసీలతో భేదించే తగువుకు దిగారా? ఎంతమాత్రం కాదని గుర్తించడం అవసరం.

కరువు కాటకాలను ఎదుర్కొంటున్న ప్రజలకు వెంటనే నివారణకల్గించే ఆర్థిక స్కీము లను (జమీందారీల రద్దు మిల్లులను స్వాధీనపర్చుకొని బట్టల ఉత్పత్తిని అధికంచేయుటం దొంగమార్కెట్లు అరికట్టడం మొ: నైనవి) వెంటనే అమలు చేయమని ప్రతికక్షులు ఆందోళనచేయరు. పోలీసు రాజ్యస్థాపనకు ప్రతికక్షులు అడ్డు కూపారు. రాజకీయంగా ఇంగ్లీషుప్రభుత్వంతో సాగుతున్న రాజీ దిగజారుడు విధానాల్లో గూడ రెండు కక్షలకు భేదంలేదు. ప్రధాన కక్షల ప్రజాకార్యక్రమాన్ని వదిలి, నైతిక కోణం నుండి ప్రారంభమయిన మద్యపాన నిషేధం దాదీ, గ్రామ పునర్నిర్మాణం మొదలైన విధానాల్లో ఒకరిని మించిన గాంధీయులు మరొకరు!

ప్రతిపక్షులలో చాలామంది భూస్వామ్య హక్కులను నాశనంచేసే ప్రజారక్షణ ఆర్డి నెన్సును సమర్థించారు. కొలదిమంది మౌనం దాల్చి వూరుకున్నారు. ఒకరిద్దరు వ్యక్తిగత సంభాషణలలో వ్యతిరేకించారు. కాని, వారంటు లేకుండా అరెస్టులు, విచారణలేకుండా శిక్షలు వేయడానికి పోలీసులకు అధికారమిచ్చే ఆర్డినెన్సును అరికట్టడానికి ప్రతికక్షులు నడుంబిగించలేదు. తాముకూడ కమ్యూనిస్టు వ్యతిరేక పసరును కక్కుతూనే వున్నారు. ప్రజావుద్యమాలను పోలీసులు లాఠీచార్జీలతోను, తుపాకి కాల్పులతోను అణచివేస్తుంటే కొలదిమంది చూస్తూవూరుకున్నారు. ఎక్కువమంది సమర్థించుతున్నారు.

అంటే ప్రతికక్షులవాదం ప్రజలకు సంబంధించిగాని, ప్రజా కార్యక్రమాలకు సంబంధించికాని, ఆర్థిక, రాజకీయ పాలసీలకు సంబంధించిగాని లేదనే విషయం స్పష్టం. ఈ సత్యాన్ని జాగ్రతగా గుర్తించడం నేటి ప్రధాన కర్తవ్యం. ఈ సంక్షోభానికి కారణం అధికార వాంఛ! శాసనసభ్యులనందరినీ ఐక్యపరిచి ప్రజాసేవ దాటనబెట్టే కార్యక్రమం శిధిలం కాంగ్రెసు ప్రణాళికను అనుకరించి పనిచేయాలనే లక్ష్యం ఏనాడు లేకపోయిందో అప్పటి నుంచి అంతర్యుద్ధానికి అంకురాలుపడి కక్షలు బలిసినయి.

ఇంకా తప్పుడు మార్గాలా?

కాని రెండు పక్షాల్లో ఎవరినైనా అడగండి! ఈ సంక్షోభానికి కారణాలు ఏమేమో చెప్తారు. మూల కారణాన్ని ఒప్పుకోరు. అంతేకాదు. ప్రజల యెడల బాధ్యతలు జీర్ణించిన తరువాత, వారి మద్దతుకొరకై, పెడ మార్గాల్లోకి పట్టించాలని చూస్తున్నారు నాయకులు.

ప్రకాశంగారు ఆంధ్రజిల్లాలకు ప్రయాణం కట్టారు. కారణం? తనలో ఆంధ్ర ప్రజల విశ్వాసంప్రకటించుకోడానికి. తమిళనాడులో తమిళ కాంగ్రెసు నాయకులు లోగడమంటే తిరుగుతున్నారు. తమిళ కాంగ్రెసు నాయకులు ఆంధ్రలోనూ, ఆంధ్ర కాంగ్రెసు నాయకులు తమిళనాడులోనూ సంచారం చేయటానికి గుండెలు లేవు ఈనాడు! చివరికి ఇది ఆంధ్ర తమిళ సమస్యగా చిత్రించి ఎవరి ప్రజలను వారు సమీకరించుకోడం, ఆంధ్ర తమిళ జాత్యహంకారాలను రేకెత్తించడంలోకి పరిస్థితి దిగజారుతోంది. పరప్రభుత్వంతో నడుముగట్టి పోరాటం సాగించాల్సిన సమయంలో కాంగ్రెసు పక్షంలోనే జాత్యహంకార ముసలం ప్రబలితే ప్రజా జీవితానికి ఎంత ప్రమాదం? పరప్రభుత్వప్లానుకు ఇంతకంటె దోహదంమరేమన్నా ఉందా?

ఆంధ్రజిల్లాలలో మరింత అధ్వాన్నంగా ఉంది. ప్రకాశాన్ని బలపరచని వాళ్ళను తమిళులతో కలిసి కుట్రలుసాగించిన ద్రోహులుగా చిత్రించి చిత్రవధ చేయాలని కొందరు బయలుదేరితే, ఆంధ్ర జాతీయోద్యమం మన కళ్ళముందే ముక్కలు ముక్కలు అయిపోవటంగాక మరేమిటి? గ్రామగ్రామాలు చీలి ప్రతిపల్లెలో కక్షలు ఎక్కువైతే ఎవరికి లాభం?

ప్రజా కర్తవ్యం

సంక్షోభానికి మూలకారణం గుర్తించిన ఆంధ్ర ప్రజలు, తమిళ ప్రజలు, మలబార్ కన్నడ ప్రజలు పదవీ వ్యామోహంతో ప్రజాజీవితాన్ని నాశనం గావిస్తున్న నాయకులను, శాసనసభ సభ్యులకు బుద్ధి చెప్పాలిసిన సమయం వచ్చింది. ఉపేక్ష వహించి పెడ మార్గాల్లో పడితే ప్రమాదం ప్రజలకేమమా!

ప్రజా కార్యక్రమాలను: తిండి, బట్ట కరువును అరికట్టే తీవ్రమైన కార్యక్రమాన్ని దొంగ మార్కెటుదార్లను, జమీందార్లను, మిల్లుయజమానులను, శిక్షించే కార్యక్రమం అమలుచేసే స్థిరమైన ప్రజా మంత్రివర్గం రాష్ట్ర ప్రజలకు క్షేమం అవసరంగూడా, లేకపోతే బ్రిటిష్ గవర్నర్ల క్రింద, ప్రభుత్వ ఉద్యోగుల క్రింద జీవితం మరింత అధ్వాన్నం కాగలదుసుమా!

అందుకై గ్రామగ్రామంలో ప్రజలంతా లేచి సమావేశాలద్వారా మన అభిప్రాయాన్ని గొంతెత్తి చాటండి!

[illegible] కక్షలతో మాకు సంబంధంలేదు. పదవీ వ్యామోహాన్ని సహించం! ఇది ఆంధ్ర తమిళ సమస్యకాదు. ప్రజాకార్యక్రమాన్ని అమలుచేయండి. జమీందార్లను రద్దుచేసి రైతుకు పొలం ఇవ్వండి!

మిల్లులను స్వాధీనం చేసుకొని బట్ట ఉత్పత్తి చేయండి!

దొంగ మార్కెట్లు [illegible] సహించం!

మా కరువును తీర్చని పిచ్చిపిచ్చి ముదా మాకు అవసరంలేదు!

ప్రజల పౌరసత్వాలను నాశనం [illegible] ఆర్డినెన్సును రద్దుచేయండి!

ప్రజారక్షణబిల్లును ఉపసంహరించుకొ[illegible] రాజకీయ ఖైదీలందరను వెంటనే [illegible]దల చేయండి!

సోదరజాతుల సహృద్భావానికి దారి ప్రత్యేకాంధ్రరాష్ట్రనిర్మాణం వెంటనేఅవవ[illegible]

ప్రజలంతా ఏకమై పరాయి ప్రభుత్వ [illegible] బయటికిపంపే పోరాటానికి దిగుదాం!

ఈ ప్రజా నినాదాలతో సమాయత్తమం ముందుకునడిస్తే, యీ సంక్షోభాన్ని [illegible] ముందుకుపోతాం! ఇంతకంటె మార్గం మరొ[illegible]కటి లేదు!

రాష్ట్ర విద్యార్థిసంఘం కార్యవర్గ తీర్మానాలు

బెజవాడ, ఫిబ్రవరి 21

బెజవాడలో ఫిబ్రవరి 15, 16 తేదీంలో సమావేశమైన రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం యీ క్రింది తీర్మానాలను, గావించింది.

మద్రాసు గవర్నరు జారీచేసిన ప్రజా రక్షణ ఆర్డినెన్సును, యుటీటణ విద్యార్థి సంఘ ఆఫీసుమీద జరిగిన దాడుల్ని, ఆర్డినెన్సుపేర జరిపిన అరెస్టులను ఖండిస్తూ, ఆర్డినెన్సు వుపసంహరించుకొని అరెస్టుచేసిన వారినందరిని విడుదల చేయాలనికోరారు.

డి. ఏ. ఐ. మత కలహాంపేరుతో, పౌర సత్వ హక్కులు నరికట్టుతూ పంపించిన సర్క్యులరును ఖండించారు.

'నవయుగ' పత్రికను మార్చి 10 వ తేదీకి తీసుకుని రావాలని, ఆనాటికి కనీసం 1000 మంది చందాదార్లను చేర్పించి, 1000 రూపాయలు డబ్బు వసూలు చేయాలని తీర్మానించారు.

రాష్ట్రములో వస్తున్న వుపాధ్యాయుల కోర్కెలను బలపర్చుతూ ఆందోళన చేయాలని నిర్ణయించారు.

వేసవి సెలవులలో యువజనసంఘాలల్లో కలిసి, వాని కార్యక్రమాన్ని అమలు జరపాలని, వర్కర్లకు రాజకీయ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

ప్రపంచ యువజన ప్రతినిధుల కార్యక్రమాన్ని బయల్పరచం చేయడానికి కృషి చేయాలని తీర్మానించారు.

కృష్ణాజిల్లా యువజన సంఘం

కార్యవర్గ తీర్మానాలు

కమమూరు, ఫిబ్రవరి 17

కృష్ణాజిల్లా యువజనసంఘ కార్యవర్గ సమావేశం కమమూరులో 15-2-47 న శ్రీ కాశీనేని సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతను జరిగింది.

మార్చి 11, 12, 13 తేదీంలో జిల్లా యువజన మహాసభ, ఆటలపోటీలు, వైజ్ఞానిక పోటీలు జరుపుటకు నిశ్చయించిరి. ప్రపంచ యువజన సమితి రాయబారవర్గ సభ్యుల మహాసభ ఆహ్వానాన్ని అంగీకరించినందుకు హర్షిస్తూ సభ జయప్రదంగా జరుపుటకు 3000 రూపాయలు వసూలుచేయాలని, వివిధ ఉపసమితులను నియమించిరి. పౌర సత్వ హక్కులను భంగపరుస్తూ జారీచేసిన ఆర్డినెన్సును ఖండిస్తూ వెంటనే ఉప సంహరించుకొనవలసినదిగా ప్రజలు, యువకులు ఆందోళనచేయాలని, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలనియు తీర్మానించారు. ఆర్డినెన్సును బలపరుస్తూ శ్రీమతి సీతామహాలక్ష్మమ్మగారు (ఎం. ఎల్. ఏ.) చెప్పిన పెలపోడు ఉపందరు యువకులపై చేసిన ఆరోపణలు తప్పులతడకని తెలియ చేస్తూ తీర్మానించింది.

(మొదటి పేజీ తరువాయి)

మైన కార్యమేమంటే, ఇండొనేషియా ముస్లిములను భారతసేనలసాయంతో అణచివేస్తూ ఆదేశాన్ని డచ్చివారికి అప్పచెప్పుతున్నది. ముస్లిములు బ్రిటిషుదాసులని వారంటున్నారు. ఈ ఆరోపణను మేము అంగీకరించం.

"కాంగ్రెసుకోసి పిచ్చివారి మూలంగానే లీగ్ పాకిస్తాన్ సిద్ధాంతానికి దిగవలసి వచ్చింది. సింధురాష్ట్రంలో కాంగ్రెసు అధికారం తీసుకొని ముస్లిములపై కసిదీర్చుకో మొదలుపెట్టింది."

తర్వాత పేపరును గొలగించడాన్ని గూర్చి సంతృప్తిని వెల్లడిస్తూ "పేపరును ఇండియా అర్థంకాదు. ఆయన ఉర్దూ మాట, శిక్షకమాటా చెబుతూవచ్చాడు" అనిఅన్నాడు.

"దాలమంది 1948 జూన్ 30 వ తేదీ నిమోదపడిపమని అంటున్నారు. కాని, అలా జరగదనుకుంటాను. సంస్థానాధిపతులను వేరుపరచడం ప్రమాదకరమైనది, ఇందువల్ల అనుమానం ఏర్పడుతున్నది."

ఆంధ్రరాష్ట్రంలో గ్రామాలపై దాడికి పోలీసు సన్నాహాలా?

(మా విలేఖరి)

బ్రిటిష్ సైనికాధికారుల ప్లానులో ఒక భాగంగానో, లేక మన 'ప్రజారక్షణ' ఆర్డినెన్సు ఫలితమో, ఆంధ్రదేశంలో కూడా పోలీసుల తర్ఫీదు హడావిడిగా స్త్రీగా ఉన్నట్లు తెలుస్తుంది.

ముఖ్యజిల్లా లన్నిటిలోను రిజర్వుపోలీసు లకు క్రొత్తగా ట్రెయినింగు యిస్తున్నారు. అందులో వారికి నేర్పుతున్న పాఠాలివి:

అర్థరాత్రివేళ గ్రామాలనుచుట్టుముట్టడం, అకస్మాత్తుగా దాడులు జరపడం. ఆత్మరక్షకు (సాధారణంగా పోలీసులు ఎప్పుడూ చెప్పేసాకేఇది) తుపాకులు కాల్చడం, సన్ని (బాయొనెట్) లతో పొడవడం.

ఇంతేగాక ప్రతిజిల్లాలోను రెట్టింపు రిజర్వుకు రాత్రింబవళ్ళు ట్రైనింగ్ ఇవ్వబడుతోందట. ముఖ్యజిల్లాలకు బ్రెన్ గన్, మెషిన్ గన్, వయిర్లెస్ సెట్లు సహా పోలీసు అధికారులకీయబడుతున్నాయట. ఒక్క కమ్యూనిస్టునాయకులను పట్టుకోడానికే అయితే ఈ సన్నాహం ఎందుకు? తెలంగాణాలో దాడులు జరిపి నానాబీభత్సంగావించిన నైజాం పోలీసుల వెనుకనున్న బ్రిటిషు సామ్రాజ్యవాద కుతంత్రమే ఇక్కడా కన్పించుతోంది. ఈనాడు కమ్యూనిస్టులకోసం అంటూ గ్రామాలపై దాడులు జరిపే పోలీసులే, రేపు స్వాతంత్ర్య ఉద్యమాలపైన, ప్రజలపైన విచక్షణారహితంగా దాడిచేస్తారన్నది ప్రజానీకం, ముఖ్యంగా కాంగ్రెసువాదులు గుర్తించాలి. ఈ పోలీసు సన్నాహాలు దేనికని ప్రధానిని అడగాలి. స్వతంత్ర ఉద్యమాన్ని సర్వనాశనంచేసే ప్రయత్నాలను అరికట్టించ చేయాలి.

పటేల్ ప్రకటనను నెహ్రూ, అజాద్, రాజెన్‌బాబుగార్లు విమర్శించారా?

(మా న్యూఢిల్లీ విలేఖరి)

జనవరి 14 న దేశమంతటా "ఆపరేషన్ ఎసైలం" అనే కరపత్రంకోసం కమ్యూనిస్టు కార్యాలయాలపై చేసిన దాడినిగూర్చి అసెంబ్లీలో పటేల్ చేసినప్రకటనపాఠకులకువిదితమే. తాత్కాలిక ప్రభుత్వం ఈ సోదాలకు అనుమతి నీయడమేగాక, సోదాలుచేయుటలో సహాయంచేసిందనికూడపటేల్ ప్రకటించాడు. ఈ ప్రకటన జరిగాక తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెసుసభ్యులు సమావేశమై పటేల్ ప్రకటనను చర్చించారని తెలుస్తూంది.

పటేల్ ప్రకటనను నెహ్రూ, అజాద్, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌లు తీవ్రంగా విమర్శించారట. పండిట్ నెహ్రూ తాను పామీదత్తుకు పంపిన జవాబును పేర్కొంటూ, పటేల్ ప్రకటనవల్ల అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠకు భంగం కల్గిందని అన్నాడట.

కొరుల చేయుకుట్రను (ఆపరేషన్ ఎసైలం) అనే పుస్తకంలో 'పీపుల్స్ ఏజ్' పత్రిక బయట పెట్టడం, పాఠకులకు తెలిసిన విషయమే.

ఢిల్లీలోని ముఖ్య సైనికవర్గాలలోని సంభాషణలనుబట్టి, స్వతంత్రవుద్యమాన్ని నాశనం చేయడానికి వారు సరికొత్త ప్రయత్నాలు, చేస్తున్నట్లుతెలుస్తున్నదని 'పీపుల్స్ ఏజ్' ఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు.

"బ్రిటిష్‌సైన్యాలబలం, ఆయారంగాలలో సంపకాన్ని "బట్టి; భారతదేశ అంతరంగిక పరిస్థితులనుబట్టి, ఈ ప్లానులను సరికొత్తగా తయారుచేస్తున్నారట.

ఒకప్రక్క తాత్కాలికప్రభుత్వం వుంటూ వుండగానే, వాళ్ళకండ్లముందే స్వతంత్ర ఉద్యమాన్ని హత్యచేసే ఈ ప్లానులను మరింత నిర్దాక్షిణ్యంగా కొనసాగిస్తున్నారు.

సర్దార్ పటేల్, తాత్కాలిక ప్రభుత్వమూ "ఆపరేషన్ ఎసైలం" సోదాల విషయంలో తీసుకున్న వైఖరీ, సోదాలకు కారణాలను విచారించమని వారు నిరాకరించడమూ, ఇంగ్లీషు సైన్యాధిపతులకు మరింత ధైర్యం కలుగజేసింది.

సైనికాధికారుల సరికొత్త ప్రయత్నాలు

భారతదేశ స్వతంత్ర వుద్యమాన్ని రక్తపాతంలో ముంచడానికి బ్రిటిషు సైనికాధి[illegible]

కొబ్బరినూనెకు బదులు ఇంకో నూనె

తయారుచేసే పద్ధతి

పెదముత్తేని, ఫిబ్రవరి 20

తూర్పు కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభ కార్యదర్శి డాక్టరు ముత్తేని శ్రీరంగాచార్యులు గారిలా తెలియజేస్తున్నారు:

కొబ్బరినూనె రాష్ట్రం అంతటా కరువుగా నున్నదనియు, సహకార సంఘాల ద్వారా సరఫరా చేయిస్తామనియు ప్రభుత్వంవారు ప్రకటించారు. సహకార సంఘాల ప్రతినిధులు మలబారువెళ్ళి అచ్చట సరుకు నాణ్యంచేసి ప్రజలలో సరఫరా చేయుటకు కనీసము 2, 3 నెలలకు తక్కువ పట్టదు. ప్రజాసౌకర్యముకొరకై ఈలోగా కొబ్బరి నూనెకు బదులుగా ఆరోగ్యకరమైనదీ చలువ నిచ్చు నదియు అగు నూనెను తయారుచేయు కొను విధానము తెలియజేయుచున్నాము.

ఆరవీశరు గానుగపేసిన నూనెలో 4 జీడి గింజలువేసి, ఆ గింజలు వేరుకొనేవరకు కాచవలెను. అనిమ్మట ఆ నూనెను వడబోసి అందులో అగరునూనెకువాడే దినుసులు (ఏ పచారీకొట్లలో అడిగినా ఇస్తారు) ఎదిమిది [illegible] కిమ్మతుగలవికొని, మెత్తగానూరి [illegible] వడబోయవలెను. ఇది కళ్ళకు చలవ చేయుటయేగాక, తెల్లవెండ్రుకలైనా నల్లగా [illegible]గలదు. సువాసనకొరకు ఏ జాస్మిన్ గాని, లేక ఏ పరిమళవు ఎసెన్సుగాని కొద్దిగా కలిపితే, మంచి సువాసనగా ఉండును. సీసెడునూనె రు. 4 ల లోపు గిట్టును.

తెనాలి కార్మికుల జీతాల పెంపుదల

తేల్ప్రోలు, ఫిబ్రవరి 21

తేల్ప్రోలు ప్యాక్టరీ కార్మికులు గత జనవరి నెలలో, చాల తక్కువగాయున్న కూలి రేట్లను పెంచవలసినదిగాను, కరువు భత్యం, అదనపు పనికి రెట్టింపు కూలి, ఆదివారం సెలవు, వగయిరా కోర్కెలు జయలక్ష్మీ మిల్లు యజమానులకు యూనియన్ తరపున తెలియజేశారు.

ప్రస్తుతం బెజవాడ మిల్లులలో యిస్తున్నట్లు డ్యూటీ ముతా, యింజన్‌స్టాఫ్‌కు రేట్లు యిచ్చునట్లు ఫ్యాక్టరీ యజమానులు అంగీకరించారు. ఈ రేట్లు మార్చి 20 నుండి అమలు జరుగుతాయి.

దీని ప్రకారం ప్రస్తుతం రోజుకు అ 8 లు వస్తున్న డ్యూటీ వారికి యికనుండి అ 12 లు వస్తుంది. ముతాపనివారికివగటున రు1-0-0కు అ 8 లు పెరిగినాయి. ఇంజన్‌స్టాఫ్‌కు రు 30-0-0 ల జీతం లోపువారికి రు 1-0-0 కి అ 4 లు యింక్రిమెంటు, రు 8-0-0 లు కరువుభత్యం వస్తుంది. రు 30-0-0 ల నుండి రు 50-0-0 ల మధ్య వారికి రు 1-0-0 కి అ 3 లు యింక్రిమెంటు, రు 8-0-0 లు కరువుభత్యం వస్తుంది. రు 50-0-0 ల నుండి రు 60-0-0 ల మధ్యవారికి రు 1-0-0 కు అ 2 లు యింక్రిమెంటు, రు 8-0-0 లు కరువుభత్యం రు 60-0-0 ల పై వారికి యింక్రిమెంటులేదు. కరువుభత్యం రు8-0-0లు చొప్పున పెరుగుతాయి.

చెరకు రైతులపై ఫ్యాక్టరీ యజమానుల దురాగతాలు

సామర్లకోట చెరుకుమిల్లు పంట నష్టపరుస్తుంటే ఉయ్యూరుమిల్లు నాటకుండానే అడ్డుపడుతోంది

పిఠాపురం, ఫిబ్రవరి 20

రైతులనుంచి కంట్రాక్టు ప్రకారం సకాలానికి చెరుకు తీసుకోకుండా యింతకాలం తిప్పలుపెట్టిన సామర్లకోట పంచదార ఫ్యాక్టరీ యజమానులు, యిప్పుడు కంట్రాక్టుకు విరుద్ధంగా చెపుతున్నారు.

కొత్తమెషినులు దొరకనందున రైతులు గానుగలు తెప్పించుకొని ఆడించుకోండని, తాము కంట్రాక్టు ప్రకారం చేయనందుకు విచారిస్తున్నామని, యజమాని తమరాయబారి ద్వారా కబురుపెట్టాడు.

బెల్లంధర పడిపోయినా, పంచదార ధర ప్రభుత్వం పెంచింది గావున, ఈ చెరుకుని తీసుకుంటే లాభాలు తగ్గుతాయని యజమాన్లు యీ నాటక మాడుతున్నారు.

ఫ్యాక్టరీవారి కాలవిలంబనకు కారణంగా, చాలావరకు చెరుకు ఎండిపోయింది. పెట్టుబడిచూస్తే రైతుల కాహాతుకు మించింది. పేదరైతులు ఎలాగో ఆడినా బెల్లానికి గరిష్ఠ ధర లేనందున, రైతుకు పెట్టుబడి నష్టం కూడా కలుగుతుంది. ఈ అన్యాయాన్ని అరికట్టాలని రైతులు ఆందోళన చేస్తున్నారు.

ఉయ్యూరు ఫ్యాక్టరీ అన్యాయాలు

చెరకు పంటకు అనుమతి యివ్వడంలేదు

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 2

గ్రామరైతుసంఘ అధ్యక్షులు మండవ వెంకటసుబ్బయ్య, గన్నవరం తాలూకా కమ్యూనిస్టు కమిటీసభ్యులు దింటకుర్తి హరిశ్చంద్రరావుగార్లు క్రిందిప్రకటన చేస్తున్నారు:

కపిలేశ్వరపురం ఫిర్కాలో ఇంచుమించు చెరుకు 1000 యకరములు వేయబడుచున్నది. ఈ సంవత్సరం షుగర్‌ఫ్యాక్టరీవారు తమనుండి అనుమతిపొందనిదే చెరకు వేయరాదన్నారు. పిటిషన్లకు 1946 సం॥ డిసెంబర్‌నెల ఆఖరిగడువుగా నిర్ణయించారు. 1944 - 45 - 46 సంవత్సరాలలో ఒక్కో రైతు చెరుకు మొత్తం ఎన్ని యకరాలలో వేశారో, అందులో మూడోవంతులో మాత్రమే వేయుటకు పర్మిషన్ ఇవ్వబడుతుందనీ అంతకుమించితే వేయరాదనీ శాసించారు. కాని నిజానికి, ఆచరణలో పిటిషన్లు బుట్టదాఖలా చెయ్యబడుతున్నాయి. కొందరకు అసలు పర్మిట్లే యివ్వటలేదు. మరి కొందరిని గడువు అనంతరం వచ్చినవి గనుక, పిటిషన్లుమురిగిపోయినవంటున్నారు. కొందరకు మూడోవంతుకుకూడ చాల తగ్గించి యిస్తున్నారు. చెరుకు రైతులంతా భూమిని దున్ని, చెరుకునాటుటకు సిద్ధం చేశారు, తరుణం మించిపోతున్నది. ప్రైవారు జోక్యం కల్గించుకొని సక్రమంగా పర్మిట్లను వెంటనే ఇప్పించాలని కోరుతున్నాం.

చెరుకు నరుకుటకు కూడా పర్మిట్లు సక్రమంగా యివ్వబడటంలేదు. ఈ విషయంలో లంచగొండితనం ప్రబలుతుంది. దీన్ని వెంటనే అరికట్టి. మెట్టరైతులకు సక్రమంగా సకాలంలో పర్మిట్లు యిచ్చునట్లు చేయాలి.

ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీ సెక్రెటరీ గారికి, దీవాన్ ప్రెసిడెంటుగారికి పైఅన్యాయాలను రైతులు తెలియపరచినా, పరిస్థితులను సరిచేయుటకు పూనుకొనలేదు. చెరుకు రైతుల యిబ్బందులు తొలగించే నిమిత్తం ప్రైవారు వెంటనే జోక్యం కలిగించుకోవాలని కోరుతున్నాం.

ఆర్డినెన్సుపై ఖండన

యడ్లపాడు గ్రామ ఆహారకమిటీ తీర్మానం

యడ్లపాడు, ఫిబ్రవరి 16

ప్రకాశంగారి ఆర్డినెన్సు ప్రజాభిప్రాయ్యలను హరించునదిగా ఉన్నందువల్ల దీనిని ఉపసంహరించుకోవలయుననియు దీనివల్ల అరెస్టుచేయబడిన వారిని వెంటనే విడుదల చేయవలయుననియు కోరుచూ ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

ఆర్డినెన్సు పాలన ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం

ప్రధానికి తమ నిరసన తెలియజేస్తూ ప్రజలు పంపుతూన్న మహజర్లు, తీర్మానాలు, టెలిగ్రాములు

బెజవాడ, ఫిబ్రవరి 24

సామ్రాజ్యవాదుల యేజంటు మద్రాసు గవర్నరు ప్రజారక్షణ ఆర్డినెన్సుజారీచేసి యిప్పటికి మాసము దినాలయింది.

ఈ ఆర్డినెన్సు స్థానంలో మద్రాసుమంత్రివర్గం కేసు, విచారణ శిక్షలతో నిమిత్తంలేకుండా ప్రజానాయకులను డిటైన్ చేయడానికి, సామూదాయక జరిమానాలు విధించడానికి సభలు, ప్రదర్శనలు నిషేధించడానికి "శాంతిరక్షణచట్టం" అసెంబ్లీలో తీసుకురానున్నారు.

ఇట్టిచట్టాలు సామ్రాజ్యవాదులకు తోడ్పడుతాయనీ, ప్రజావుద్యమాలకుగొడ్డలిపెట్టనీ, భావిభారత విప్లవపోరాటానికి తీరనిదెబ్బనీ, కాంగ్రెసు ఆశయాలకు ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమనీ ఈ ఆర్డినెన్సును రద్దుకావించాలనీ రాష్ట్రప్రజానీకం విధివిరామం లేకుండా ఆందోళన చేస్తున్నది.

స్వాతంత్ర్యాభిలాషులగు వీరు తమ అసమ్మతిని, తమ నిరసనను మహజర్లద్వారా, టెలిగ్రాములద్వారా, తీర్మానాలద్వారా ప్రధానికి తెలియజేస్తున్నారు. మాకార్యాలయానికి చేరిన ఆ సంబంధమైన వార్తలను క్లుప్తీకరించి ప్రచురిస్తున్నాం. [సం]

టెలిగ్రాములు

మ్యునిసిపల్ వర్కర్సు, కర్నూల్ యువజనసంఘం — కర్నూలు

భీమవరం మహిళాసంఘం

విద్యార్థిఫెడరేషన్ నరసాపురం

రజకసేవాసంఘం "

టైలర్సు యూనియన్ "

కూలీసంఘం "

నిమ్నజాతి ఫెడరేషన్ "

పసుమర్లంక

గ్రామరైతుసంఘం

యువజనసంఘం

గ్రామచేనేత పారిశ్రామికసంఘం

పసుమర్ల

గ్రామయువజనసంఘం

మహిళాసంఘం

బెజవాడ

అరండల్‌పేట యువజనసంఘం

భోజనహోటల్ ప్రొప్రయిటరు పున్నయ్య

వీరులపాడు

గ్రామ కమ్యూనిస్టు కమిటీ

మహిళాసంఘం

యువజనసంఘం

రైతుసంఘం

వ్యవసాయ కూలీసంఘం

బెజవాడ

ముప్పన మస్తానరావు (టైలర్)

రెడ్డి అప్పలస్వామి సోడాకొట్టు

గొర్రెల కనకయ్య "

కుంచం సూరయ్య "

విస్సంశెట్టి కనకయ్య (మృదంగి మేస్త్రీ)

బయలపూడి సోములు (రాయి వ్యాపారం)

కత్తరి కూలీసంఘం

ఖాజీపేట తాలూకా వ్యవసాయ కూలీసంఘం

కొండేపి రైతుసంఘం

నిమ్మగడ్డ రైతుసంఘం

నిమ్మగడ్డ కమ్యూనిస్టుపార్టీ

నాదెళ్ళవారిపాలెం రైతుసంఘం

నాదెళ్ళవారిపాలెం కమ్యూనిస్టుపార్టీ

చీమలవాగుపల్లె గ్రామ కాంగ్రెసుకమిటీ

గొండ్లపాడు గ్రామ ప్రజలు

వేములపాడు డి. యస్. ఆర్. రెడ్డి

గోపాలకృష్ణా రైసుమిల్, అత్మకూరు

తల్లూరి మడుపాలెం రైతుసంఘం

" కమ్యూనిస్టుపార్టీ

యండగండి గ్రామ రైతుసంఘం

యండగండి యువజన సంఘం

ఓబులాయపల్లె గ్రామ రైతుసంఘం

" కమ్యూనిస్టుపార్టీ

యనమదల గ్రామ రైతుసంఘం

కాకినాడ "

కోటితీర్థం "

మదపల్లె "

యర్రపల్లె "

తూర్పు కంభంపాడు రైతుసంఘం

" కమ్యూనిస్టు కమిటీ

అగిరిపల్లి

గ్రామ యువజనసంఘం

గ్రామ కమ్యూనిస్టుపార్టీ

గ్రామ రైతుసంఘం

చిన్నఅగిరిపల్లి

గ్రామ రైతుసంఘం

గ్రామ కమ్యూనిస్టుపార్టీ

గ్రామ యువజనసంఘం

వడ్లమాను

గ్రామ రైతుసంఘం

గ్రామ యువజనసంఘం

గ్రామ కమ్యూనిస్టుపార్టీ

మహజర్లు

అమృతలూరు గ్రామంనుండి 800 సంతకాలు; తాగర్లమూడి 125; కంచర్లపాలెం 116; కాకర్లమూడి 80; అయితానగరం [illegible]; క్రాప 120; కరెవరం 306; తెనాలి ప్రెస్ వర్కర్సు 76; మహిళాసంఘం [illegible]; తెనాలి మ్యునిసిపల్ వర్కర్సు 67; [illegible] 200; అవరల్ 142, కొంకలూరు 125, గుడివాడ 120, యెరువల 107; దావులూరు 313; కొల్లిపర 204, కొల్లిపర హైస్కూలు [illegible]; చెముడుపాడు 154, దేవేంద్రపాడు 164; చివలూరు 40; ఈమని 125; వందిపెలగ 160; తెనాలి చేనేత కార్మికులు 35, [illegible] పాలెం200; విశ్వనాధపల్లి కొత్తపాలెం 1000 మొవ్వ 70; వేములపాడు 100; [illegible] 200, [illegible] 278; [illegible] 600, పెదపులూరు 140 మంది సంతకాలు చేసిన మహజర్లు ప్రధానికి పంపించారు.

బర్మా సైనికుల తిరుగుబాటు

రంగూన్, ఫిబ్రవరి 22

రంగూన్‌కు ఉత్తరంగా 40 మైళ్ళలో వున్న పెగూవద్దవున్న బర్మా రైఫిల్స్ బెటాలియన్ 6 వ దళం తిరుగుబాటు చేసింది. తిరుగుబాటు చేసినవారు వెయ్యిమంది. గత మూడురోజులుగా వారు తిరుగుబాటు చేస్తున్నారు.

ఆయుధాలను అప్పగించండి

ఆంగ్‌సాన్ విజ్ఞప్తి

బర్మా తాత్కాలిక ప్రభుత్వం ఉపాధ్యక్షుడు ఆంగ్‌సాన్ ఫాసిస్టు ప్రతికూల ప్రజా సమితి, తిరుగుబాటుదారులకూ ఒక విజ్ఞప్తి చేశారు. ఆయుధాలన్నిటినీ ప్రభుత్వానికి అప్పగించవలసిందని కోరారు. మార్చి 31 వ తేదీ లోగా అలా ఆయుధాలిచ్చివేసిన వారికి శిక్షలు లేకుండా వదలివేస్తామని అన్నారు.

కొందరు దేశభక్తులు కొందరవరి రహస్యాయుధాలను సేకరించి ప్రతిఘటన సాగించుతున్నారనీ, విప్లవ విజృంభణ కిది సమయం కాదనీ ఆంగ్‌సాన్ అన్నారు.

ఫాసిస్టు ప్రతికూల సమితివారు, లండన్ రాయబారాల విఫలమయిన పక్షంలో తిరుగుబాటుకు సన్నిద్ధులయ్యారనీ, కొందరు జిల్లా నాయకులు ఈ ప్లానుకు పెడర్థాలు కల్పించడంవల్ల 'పొరపాటు' గా ఇప్పుడు 'తిరుగుబాటు' లు ఆరంభమయ్యాయని రంగూన్ పత్రికలు వ్రాశాయి.

సమ్మె హక్కు హరిస్తూ కేంద్ర అసెంబ్లీలో బిల్లు

ఎన్. ఎమ్. జోషీ ప్రతిఘటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

పారిశ్రామిక తగాయిదాల బిల్లు పేరుతో సమ్మె హక్కును అపహరించే చట్టం 55, 5 వోట్లతో కేంద్ర శాసనసభలో నెగ్గింది. కార్మిక సభ్యులు ముగ్గురూ బిల్లును వ్యతిరేకించారు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎన్. ఎమ్. జోషీ బిల్లును తీవ్రంగా ఖండిస్తూ ఇలామాట్లాడారు:

"దేశంలోవున్న అశాంతిని అర్థం చేసుకోలేకపోవడంవలన ఈ బిల్లు తెస్తున్నారు. కమ్యూనిస్టులు ఈ అశాంతికి మూలకారణం అని మీరంటున్నారు. వారేమన్నా తప్పు పనిచేస్తుంటే శిక్షించడానికి మీ వద్ద వలసినన్ని చట్టాలు వుండనే వున్నాయి. కాని, కమ్యూనిస్టుల వలుకుబడిలోవున్న వారిని శిక్షించడం తప్పుకాదా? దేశంలోవున్న కార్మికులంతా అంత సులభంగా కమ్యూనిస్టుల చేతులలో పడిపోవడం ప్రభుత్వముకు ఒక హెచ్చరికగా పనిచేసివుండాలి. దాని అర్థం ప్రభుత్వ విధానంలో ఏదో లోపం వుందనే.

"కాంగ్రెసు - లీగుల మధ్యగల ఓటే తిలను బలవంతంగా రాజీచేస్తామని ఎవరన్నా అంటే ఒప్పుకుంటారా? ఆ బలవంతపు రాజీ కార్మికులమీదనే ఎందుకు రుద్దాలి? ఇదివరకటి ప్రభుత్వాలు సమ్మెలు నిషేధించి దేశంలో శాంతి నెలకొల్పమనుకొని విఫల ప్రయత్నాలు చేశాయి. ఈప్రభుత్వం మాత్రం నెగ్గగలదా?

"బలవంతపు రాజీ పద్ధతినీ, సమ్మెలు నిషేధించడాన్నీ వ్యతిరేకిస్తున్న దొక్క కమ్యూనిస్టులే కాదు. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకూడా దానిని వ్యతిరేకిస్తుంది. ట్రేడ్‌యూనియను కాంగ్రెసులో కమ్యూనిస్టులున్నారు. కాంగ్రెసువాదులు, మితవాదులు, సోషలిస్టులు, ఏ పార్టీకి చెందనివారుకూడా వున్నారు. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు హాజరయిన 1200 మంది ప్రతినిధులలో అర్ధుడు (రాయిస్టు) మాత్రమే గవర్నమెంటు దరఖాస్తు బలపరిచాడు. రాయల్ కమిషన్ కూడా రెండేళ్ల విచారణచేశాక బలవంతపు రాజీ పనికిరాదని తేల్చింది.

వీట్-నామ్ ఎన్నటికీ లొంగిపోదు

కాని శాంతి సంప్రతింపులకు ఎప్పుడూ సిద్ధమే

హైవాన్, ఫిబ్రవరి 2?

పారిస్‌లోని వీట్-నామ్ ప్రతినిధులు, వీట్-నామ్ అధ్యక్షుడు హోచిమిన్ తరఫున ఇటీవలం కొన్ని శాంతిసూచనలు ఫ్రెంచి ప్రధాని రెమాడియర్‌కు అందజేశారు. రెమాడియర్ వాటిని నిరాకరించడమే కాకుండా, వీట్‌నామ్ ప్రతినిధివర్గాన్ని గుర్తించనన్నారు. వీట్-నామ్‌పై ఫ్రెంచి దాడి జయప్రదంగా సాగుతున్నదనీ, సంతృప్తికరమైన పరిష్కారానికి తగిన వాతావరణం ఏర్పడుతున్నదనీ సామ్రాజ్యవాద ధోరణిలో మొన్న నొక ప్రకటన చేశారు.

వీట్-నామ్ రిపబ్లిక్కు ప్రభుత్వం ఈ ప్రకటనను ఈవేళ ఖండించింది. ప్రస్తుత ఫ్రెంచి ప్రభుత్వం, ఫ్రెంచి సామ్రాజ్యవాద వర్గాలకు లొంగిపోయి తమపై దురాక్రమణ యుద్ధాన్ని సాగిస్తున్నదనింది. "ఆ యుద్ధ బాధ్యతను తామే వహించడానికి ధైర్యం చాలక వీట్-నామ్ ప్రభుత్వంపై నెట్టుతూంది" అని ఖండించింది.

శాంతి సంప్రతింపులకు ఎప్పుడూ సిద్ధమే

వీట్-నామ్ నాయకుని వివరణ

సైగాన్, ఫిబ్రవరి 22

"వీట్-నామ్ సేనలు ఫ్రెంచివారికి లొంగిపోవడం అనేది ఎప్పటికీ జరుగదు. అయినప్పటికీ, న్యాయమయిన షరతులపై శాంతి కుదుర్చుకోడానికి హో-చి-మిన్ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంది" అని ప్రముఖ వీట్-నామ్ నాయకుడు పత్రికా విలేఖరులతో అన్నారు.

"చంగ్-కై-షేక్‌తో కన్నా, నెహ్రూ పండితునితో డాక్టరు హో-చి-మిన్‌కు పరస్పర సద్భావం ఎక్కువగా ఉంది కాబట్టి వీట్-నామ్ విషయంలో ఇండియా మధ్యవర్తిత్వానికి మేము అంగీకరిస్తాము" అని అతన్నారు.

వీట్‌నామ్ లొంగిపోతూందను కోవడం భ్రమ

వీట్-నామ్ ప్రభుత్వం ఫ్రెంచివారికి లొంగిపోయిందని కొంతమంది ఫ్రెంచి వారు వ్యాపింపజేసిన వదంతులు తనకు తనకు ఆశ్చర్యం కలిగించాయని ఇండో చైనాలోని ఒక ఫ్రెంచి ఉన్నతోద్యోగి అన్నాడు:

"ఫ్రెంచి వారికి ఆయుధబలమున్నప్పటికీ వీట్-నామ్ ప్రతిఘటన ఏమీ తగ్గలేదు. వీట్-నామ్ ప్రభుత్వాధికారం కూడా సన్నగిల్లలేదు" అని ఆయన ఒప్పుకున్నారు.

కార్మికులకు జీవితభీమా నివ్వండి. ఇతర సౌకర్యాలు కలిగించండి. అప్పటికీ కల్లోలాలు తగ్గకుంటే తర్వాత ఆలోచించండి.

"యజమానులకు, కార్మికులకు ప్రభుత్వము సమాన న్యాయం కలిగించడంలేదు. యజమాని లాకౌట్ ప్రకటించకుండా పని ఎగబెట్టడానికి అనేక ఉపాయాలున్నాయి. కార్మికుడికి సమ్మె ఒక్కటే ఆధారం. ఇద్దరికి బిల్లులో న్యాయం కలిగించడమంటే యజమాని తనుకోటీవున్నవేనిడే పని పరిస్థితులలో మార్పు లేకూడదని నిషేధించడం.

"ఒకప్పుడి ప్రభుత్వ సభ్యులు ఏ ఆదర్శాలను ఏకరువు పెట్టేవారో, వాటిని నేడు పూర్తిగా మరిచిపోయారు. ఆ ఆదర్శాలను వారు విడిచినా మేము వదలం. ఇది అసమానులమధ్య పోరాటమని మేమెరుగుదుం. కాని, అంతిమవిజయం మాదేనని ఎరుగుదుం. అవిశ్వాసంతోనే మేము పోరాటంసాగిస్తాం."

కలకత్తాలో పోలీసు దాడులు

ట్రాంవే సమ్మె సందర్భంలో

(మా విలేఖరి)

కలకత్తా, ఫిబ్రవరి 22

ఫిబ్రవరి 21 తో 8 వేలమంది ట్రాంవే కార్మికుల సమ్మె నెలరోజులు గడిచిపోయింది. ఈ నెల రోజులూ ప్రజలు సమ్మె పరిష్కారానికి ప్రయత్నించాలని కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికీ ఎన్నో విజ్ఞప్తులు పంపించారు. కలకత్తా కార్పొరేషన్ కూడా అదే విధంగా తీర్మానించింది. కాని, బెంగాల్ లీగ్ ప్రభుత్వం లండన్‌లో కూర్చున్న తెల్ల యజమానులను ఏమీ చేయలేక కార్మికులమీదనూ, కార్మిక సంస్థలమీదనూ దాడి ప్రారంభించారు. తమ కోర్కెల మంచి చెడ్డలను తామే నిర్ణయించదలచుకొన్నారంటూ బెంగాల్ కార్మిక శాఖ మంత్రి షమ్సుద్దీన్ ట్రాంవే కార్మికులపై 18వ తేదీన విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి కోపంవచ్చిందంటే చూడండి. ఏంచేస్తానో అని బెదరించారు. నేడు క్లయివ్ స్ట్రీట్ యూరపియన్ యజమానులు బెంగాల్ ప్రభుత్వాన్ని తమ ఇచ్ఛవచ్చినట్లు తిప్పుతున్నారంటే ఆశ్చర్యపడనవసరంలేదు.

23 వ తేదీ ఉదయం కలకత్తా పోలీసులు అనేక కార్మికసంఘం ఆఫీసులపై దాడి చేశారు. ట్రాంవేపనివారి యూనియన్ ఆఫీసు, బెంగాల్ రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ ఆఫీసు, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు, రాష్ట్ర కిసాన్‌సభ ఆఫీసు, కమ్యూనిస్టు దినపత్రిక 'స్వాధీనతా' కార్యాలయాన్ని సోదా చేశారు. అమృత బజారు, హిందూస్థాన్ స్టాండర్డ్ పత్రికా కార్యాలయాలనుకూడ సోదా చేశారు.

ట్రాంవేపనివారి యూనియన్ ఉపాధ్యక్షుడు గోపాలాచార్యను, బెంగాల్ రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కార్యదర్శి అబ్దుల్ మోమిన్‌ను అరెస్టు చేశారు. ఇంకనూ చాలా మందిపై వారంట్లు వున్నట్లు తెలుస్తూంది.

ప్రపంచ పురోగమనాన్ని అరికట్టడం సామ్రాజ్యవాదుల తరంకాదు

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో ప్రముఖుల ఉపన్యాసాలు

లండన్, ఫిబ్రవరి 23

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ నిన్న లండనులో ప్రారంభమయింది. 12 దేశాలనుండి సౌహార్ద ప్రతినిధులు వచ్చి నిన్నటి సమావేశంలో మాట్లాడారు. మలయా, పాలస్తీనా, అరబ్బు దేశాలనుండి కూడా వచ్చారు.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్‌కమిటీ ప్రతినిధి మాట్లాడుతూ, జర్మనీ భవిష్యత్తు విషయంలో బ్రిటన్ ఫ్రాన్సులకు అంగీకారం కుదరాలన్నారు. "ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ జాతీయమైనది, ప్రజాతంత్ర బద్ధమైనదన్న విషయాన్ని బ్రిటన్‌లో అందరూ గుర్తించాలని కోరుతున్నాం." అన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదఖండన

అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఖండిస్తూ అమెరికా, కనడా ప్రతినిధులు మాట్లాడారు.

అమెరికా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు విలియం ఫాస్టర్ మాట్లాడుతూ "మొన్నటి యుద్ధంలో అమెరికా సామ్రాజ్యవాదం విపరీతంగా బలపడిందన్నాడు. "కాని, ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలోవున్న బలహీనతలన్నీ దీనిలో వున్నాయి. కాబట్టి, ఈ బలం కొంతవరకు భ్రమ పూరితమే" అని ఫాస్టర్ వివరించారు.

"అమెరికాలో కార్మికోద్యమాన్ని అరికట్టడానికి పెట్టుబడిదారులు శాసనసభలో 272 బిల్లులు పెట్టబోతున్నారు. అమెరికా చరిత్రలో కని విని ఎరుగని ఈ దాడిని అమెరికా కార్మికోద్యమం జయప్రదంగా ఎదుర్కొగలదు. ఈ దాడి నెదుర్కోవడంలో అమెరికాలోని కార్మిక సంస్థలన్నీ ఐకమత్యంకుదుర్చుకోగలవు." అని అన్నారు.

"యూరప్ ప్రజలందరూ తమతమ దేశాలలో అమొఘమైన పద్ధతుల్లో సోషలిజంవైపు పురోగమిస్తున్నారు. ఈ పురోగమనాన్ని అరికట్టాలని అమెరికా సామ్రాజ్యవాదులు గింజుకుంటున్నారు. కాని వారికెంత ధనబలమున్నా యీ పురోగమనాన్ని అరికట్టజాలరు" అని ఫాస్టర్ అన్నారు.

కెనడా 'లేబరు ప్రోగ్రెసివ్‌పార్టీ' ప్రధాన కార్యదర్శి టిమ్‌బక్, కెనడా పెట్టుబడిదారులు ఒకవైపు బ్రిటన్ సంబంధాలు త్రెంచుకుంటూ మరొకవైపు అమెరికా సామ్రాజ్యవాదానికి కెనడాను ఒక బానిసగా చేస్తున్నారన్నారు.

ఇండియాలో బ్రిటిష్ సన్నాహాలనుగురించి హెచ్చరిక

బ్రిటిష్ అధికారంక్రిందవున్న ఉత్తర ఐర్లండు ప్రతినిధి మేక్‌కులోచ్, ఇండియాలో బ్రిటిష్‌సన్నాహాలను గురించి హెచ్చరించాడు.

"ఇండియా విభజనకు ఎప్పటికీ అంగీకరించ వద్దు. మొదటి ప్రపంచయుద్ధానంతరం ఐర్లండు దేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం విభజించింది. ఆ విభజనను అవకాశంగా తీసుకొని ఐర్లండు పురోభివృద్ధికి తీరని ప్రతిబంధకం కలిగించింది," అని అన్నాడు.

"సామ్రాజ్య ప్రభుత్వం తనంతటతాను ఏదీ వదులుకోలేదు. అట్టిపెట్టుకోవడం ఏ మాత్రం సాధ్యం కానప్పుడే దేనినయినా వదులుకుంటుంది. అలాంటి పరిస్థితుల్లో మైనారిటీ జాతులహక్కుల రక్షణ అనే నెపంతో తమ పెత్తనాన్ని ఇంకా సాగించుకో జూస్తారు. ఇదంతా ఐర్లండులో మనుభవించాము. (ఉత్తర ఐర్లండులో ప్రోటెస్టెంటులను కాపాడడానికంటూ బ్రిటన్ తిష్టవేసుక్కూర్చుంది)అని అతను ముగించారు.

మలయాలో పౌరస్వాతంత్ర్య హక్కులు కాపాడాలి

మలయాలో ట్రేడ్‌యూనియన్లకు, రాజకీయ పార్టీలకు సంపూర్ణ స్వాతంత్ర్యంఉండాలనీ, ప్రజలందరకూ పౌరస్వాతంత్ర్యహక్కులు గ్యారంటీ కావాలనీ మలయాపార్టీ ప్రతినిధి మాట్లాడారు.

"జపానుపై యుద్ధంలో ఎంతో తోడ్పడిన 'మలయా ఫాసిస్టు వ్యతిరేక సంఘటన' ఈనాడు రహస్యంగా వుండి పని చేయవలసిన పరిస్థితులేర్పడ్డాయ"ని అతడన్నాడు.

పాలస్తీనాలోని 'అరబ్బు స్వాతంత్ర్య సంఘటన' ప్రతినిధీ, యూదు కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులిద్దరూ పాలస్తీనాలో బ్రిటిష్ మిలిటరీ సన్నాహాలను ఖండించారు. బ్రిటిష్ సేనలు తొలగిపోవాలనీ, ఐక్యస్వతంత్ర ప్రజాతంత్ర రాజ్యస్థాపనే పాలస్తీనా సమస్యకు ఏకైక పరిష్కారమార్గమనీ స్పష్టం చేశారు.

స్మట్సు ప్రభుత్వాన్ని ఖండిస్తూ తీర్మానం

దక్షిణాఫ్రికాలో పౌరస్వాతంత్ర్యహక్కులను ఒరోధిస్తూ, మానవ హక్కులను అరికడుతూ స్మట్సు ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ఖండిస్తూ ఈ మహాసభ ఒక అవసర తీర్మానం చేసింది.

ఒడంబడికను కాలదన్ని దురాక్రమణ సాగించుటకు

ఇండొనీషియాలో డచ్చి సన్నాగం

హేగ్, ఫిబ్రవరి 21

ఇండొనీషియా రిపబ్లిక్కుపట్ల డచ్చి సామ్రాజ్యప్రభుత్వం తన రాజీధోరణిని అప్పుడే మార్చుకుంటూంది. దురాక్రమణ దోపిడీని తిరిగి ప్రారంభిస్తూంది. "దేశంలో రిపబ్లిక్కు ప్రభుత్వానికి ఎంత అధికారం ఉన్నదీ అన్న విషయం ఏమంత ప్రధానం కాదంటూ" డచ్చి ప్రభుత్వం యీవేళ ఒక ప్రకటన చేసింది.

"మొన్నటి లింగాజాతి ఒడంబడికలో డచ్చి ప్రభుత్వం ఇండొనీషియా రిపబ్లిక్కుప్రభుత్వ అధికారాన్ని గుర్తించడానికి ఒప్పుకొని తన శాంతి అభిలాషను స్పష్టంచేసింది," అని డచ్చి ప్రభుత్వం ఆత్మస్తుతిచేసుకుంది. కాని, ఇండొనీషియా ప్రభుత్వం విశ్వాసపాత్రంగా ప్రవర్తించడంలేదట. అందువల్లనే, ఒడంబడిక ప్రకారం నూతన రాజ్యాంగనిర్మాణం జరిగేవరకూ డచ్చి ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వర్తించవలసి ఉంటుందట. "ఆ కారణంచేతనే ఇండొనీషియాలో తగిన సైనిక బలాన్ని సిద్ధంగా ఉంచామ"ని. అక్కడ సాగిస్తున్న మిలిటరీసన్నాహాలను సమర్థించుకున్నారు.

ఇండొనీషియా ప్రభుత్వంలో చీలికలంటూ ఊహలు

ఇండొనీషియా రిపబ్లిక్కు ప్రభుత్వంలో అధికారంకోసం వివిధపార్టీలు పెనగులాడుతున్నాయని ఈ ప్రకటన ఊహాగానం చేసింది. అభిప్రాయభేదాలు చాల తీవ్రమయాయనీ, దాని ఫలితంగా రిపబ్లిక్కు ప్రభుత్వ అధికారం సన్నగిల్లుతుందనీ అందనా వేసింది. కొంతమంది అధికారులు ప్రభుత్వాన్ని అప్పుడే ధిక్కరిస్తున్నారనీ, యుద్ధవిరమణ ఒడంబడికను ఈ అధికారులు పనికట్టుకొని భంగపరుస్తున్నారనీ పై ప్రకటన అపించింది.

బ్రిటన్, అమెరికాలు డచ్చి ప్రభుత్వం పట్ల తగినంత సహకారదృష్టితో ప్రవర్తించడం లేదని వాపోయింది.

యుద్ధం ప్రారంభించుటకు తగినంత సేన వుంది

డచ్చి యుద్ధ మంత్రి ప్రకటన

నిన్న డచ్చి శాసనసభలో యుద్ధ బడ్జెట్‌పై చర్చలో యుద్ధమంత్రి పాల్గొన్నాడు. యుద్ధ విరమణ ఒడంబడికను ఇండొనీషియావారు భంగపరుస్తున్నారని వంకబెట్టి, తిరిగి దురాక్రమణను ప్రారంభించడానికి డచ్చివారు నిశ్చయించుకున్నట్లు అతని మాటలు స్పష్టం చేశాయి. "అన్ని అవసరాలకూ సరిపోయేటంత డచ్చి సైన్యం ఇప్పుడు ఇండొనీషియాలో వుంది," అని తను ధీమాతో అన్నాడు.

డచ్చి సేనలకు బ్రిటిషు ఆయుధ సప్లయి

ఇండొనీషియాకు వెళ్ళిన డచ్చి సేనలో 62 వేల సైనికులను కావలసిన ఆయుధాలన్నిటినీ బ్రిటన్ సప్లయి చేసిందని ఇటీవల బ్రిటిష్ కామన్సుసభలో యుద్ధశాఖ కార్యదర్శి ప్రకటించారు. మరొక 18 వేలమంది సైనికులకుకూడ ఆయుధాలు సప్లయి చేస్తారట.

మాస్కోవిమర్శ నిజమౌతూంది

పెద్దఎత్తున దురాక్రమణ యుద్ధానికి తగిన సన్నాహాలుచేసుకోడానికి కాలవ్యవధికోసమే ఈ ఒడంబడిక చేసుకున్నారు. కాని, దీనిని అమలు జరిపే ఉద్దేశం డచ్చివారికి లేదంటూ లింగాజాతి ఒడంబడికను విమర్శిస్తూ మాస్కోరేడియో తెలిపింది.

సోవియటు మిలిటరీ బడ్జటులో తగ్గింపు

ఈ సంవత్సరం మొత్తం సోవియటు బడ్జటులో మూరింట 18 వంతులు మాత్రమే మిలిటరీఖర్చుకు ప్రత్యేకించడానికి ప్రభుత్వం నిశ్చయించుకుంది. పోయిన బడ్జటులో మూరింట 24 వంతులూ, 1946 లో 48 వంతులూ మిలిటరీకింద ఖర్చుపెట్టబడింది.

బడ్జటులో పారిశ్రామిక, వ్యవసాయక రవాణాసౌకర్యాల అభివృద్ధికీ, ప్రజోపయోగకర వస్తువుల అధికోత్పత్తికీ బడ్జటులో ప్రాధాన్యత ఇవ్వబడింది.

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE